**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

తేది : డిసెంబర్ 15, 2016

**గౌరవనీయులైన ఎన్నికల కమీషనర్ వారికి,**
**ఆంధ్రప్రదేశ్.**

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) ప్రతినిధిబృందం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి ఇచ్చిన మెమోరాండంను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా,**

**విషయము : ఉపాధ్యాయ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు – ఫిర్యాదులు, అప్పీళ్ళు – చర్యలకు విజ్ఞప్తి.**

రాష్ట్రంలోని 5 (ఐదు) నియోజక వర్గాల్లో శాసనమండలి ఎన్నికలకు ఉపాధ్యాయులవి, పట్టభద్రులవి జరుగుతున్నాయి. ఆన్‌లైన్‌ను, ప్రత్యక్షంగా జరుగుతున్న ఓటర్ల నమోదు గందరగోళంగా వుంది. అక్రమాలు లెక్కలేనన్ని పద్ధతుల్లో జరుగుతున్నాయి. వీటిని తెలుసుకోవడం, అభ్యంతరాలను తెలపడం కష్టంగా వుంది. ఈ సందర్భంగా మా విజ్ఞప్తి.

**(1)** నమోదైన ప్రతి ధరఖాస్తు సర్టిఫికేట్‌తో సహా ఆన్‌లైన్‌లో అందరికీ ఎన్నికలు జరిగే వరకు అందుబాటులో వుండాలి. అప్పుడే పారదర్శకంగా వుంటుంది. ఎవరైనా చూచి అభ్యంతరాలు తెలియచేయగలరు.

**(2)** ఏ రోజుకారోజు కొత్తగా నమోదవుతున్న ఓటర్ల జాబితా ఆన్‌లైన్‌లో అందుబాటులో వుంచాలి. ఒకేసారి వేల పేర్ల జాబితా పెట్టడం సరికాదు. దీనివల్ల వెనువెంటనే తమ పేర్లు సరిచూచుకోవడానికి వీలవుతుంది.

**(3)** తిరస్కరించిన ఓటర్ల వివరాలు, కారణాలతో సహా ఆన్‌లైన్‌లోనూ, ప్రింటు రూపంలోనూ అందుబాటులో వుంచాలి. రాజకీయ పార్టీలకు ఇవ్వాలి.

**(4)** అభ్యంతరాలు ఎన్నికల నాటి వరకు తెలియజేయవచ్చునని మౌఖికంగా చెపుతున్నారు. ఇది సర్క్యులర్ రూపంలో పంపాలి.

**(5)** అన్‌లైన్‌లో నమోదవుతున్న ప్రతి ధరఖాస్తు ఆటోమేటిక్‌గా ఓటర్ల జాబితాలోకి ఎక్కుతున్నవి. ఏ అర్హతా లేకున్నా, ఎలాంటి సమాచారం పొందుపరచినా ఇవి లిస్టులోనికి ఎక్కుతున్నాయి. వీటిని క్షుణంగా పరిశీలించిన తర్వాత మాత్రమే అంగీకరించాలి.

వీటిని సానుకూలంగా పరిశీలించి తగు ఉత్తర్వులు ఇవ్వగోరుచున్నాము. చర్యలు తీసుకొనగోరుచున్నాము.

**అభివందనములతో...**

| | | |
|---|---|---|
| **(వై. వెంకటేశ్వరరావు)** | **(వి. కృష్ణయ్య)** | **(పెనుమల్లి మధు)** |
| రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు | రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు | రాష్ట్ర కార్యదర్శి |